# ప్రాణాంతక స్థితి నుంచి యువతిని కాపాడిన మెడికవర్ వైద్యులు

**సికింద్రాబాద్, ఏప్రిల్ 14 (ప్రజా మంటలు):** అత్యంత అరుదైన, ప్రాణాంతకమైన 'యుగ్లైసెమిక్ కీటోఆసిడోసిస్' అనే మెటబాలిక్ సమస్యతో పోరాడుతున్న ఓ యువతికి సికింద్రాబాద్ మెడికవర్ ఆసుపత్రి వైద్యులు పునర్జన్మ ప్రసాదించారు. సాధారణంగా ఈ వ్యాధి బారిన పడినప్పుడు రక్తంలో చక్కెర స్థాయిలు సాధారణంగానే కనిపిస్తాయి, దీనివల్ల సమస్యను గుర్తించడంలో ఆలస్యమై ప్రాణాలకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంటుంది. సదరు యువతిని ఆసుపత్రికి తీసుకువచ్చిన సమయంలో ఆమె స్పృహ కోల్పోయి, తీవ్రమైన నిద్రమత్తులో ఉండటమే కాకుండా శ్వాసకోశ వైఫల్యంతో బాధపడుతోంది. పరిస్థితి విషమించడంతో వైద్యులు వెంటనే ఆమెను వెంటిలేటర్‌పై ఉంచి అత్యవసర చికిత్స ప్రారంభించారు.వైద్య పరీక్షల్లో ఆమెకు హై అనియన్ గ్యాప్ మెటబాలిక్ ఆసిడోసిస్‌తో కూడిన యుగ్లైసెమిక్ కీటోసిస్ ఉన్నట్లు వైద్య నిపుణులు గుర్తించారు. కొన్ని రకాల మందుల ప్రభావం వల్ల ఈ పరిస్థితి తలెత్తినట్లు నిర్ధారించారు. అయితే ఈ కేసులో మరో ప్రధాన సవాలు ఏమిటంటే, సదరు యువతి గర్భం దాల్చిన ప్రారంభ దశలోనే గర్భంలోని శిశువు మరణించింది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో గైనకాలజిస్ట్ డాక్టర్ తాజమ్ముల్ సమ్రీన్, ఇంటెన్సివ్ కేర్ నిపుణులు డాక్టర్ బాలసుబ్రహ్మణ్యం, ఇంటర్నల్ మెడిసిన్ నిపుణులు డాక్టర్ ప్రదీప్ కుమార్ మిశ్రాలతో కూడిన బృందం సమన్వయంతో చికిత్స అందించారు.ఐసీయూ, ఎండోక్రినాలజీ విభాగాల పర్యవేక్షణలో మెటబాలిక్ అసమతుల్యతను సరిచేస్తూ అందించిన అత్యాధునిక చికిత్స సత్ఫలితాలను ఇచ్చింది. ప్రస్తుతం ఆ యువతి పూర్తిగా కోలుకుని ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ.. రక్తంలో చక్కెర స్థాయిలు సాధారణంగా ఉన్నప్పటికీ ఇలాంటి తీవ్రమైన మెటబాలిక్ సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందని, ముఖ్యంగా గర్భిణులు, ప్రత్యేక మందులు వాడేవారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమయానికి సరైన నిర్ధారణ జరగడం వల్లే ఆమె ప్రాణాలను



కాపాడగలిగామని వారు పేర్కొన్నారు.

# బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా

**హైదరాబాద్, ఏప్రిల్ 14 (ప్రజా మంటలు):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా, తెలంగాణ భవన్‌తో పాటు ట్యాంక్ బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మాజీ మంత్రి, తెలంగాణ రాష్ట్ర తొలి ఆర్థిక సంఘం చైర్మన్ గుడిసెల రాజేశం గౌడ్ ఇతర ముఖ్య నేతలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను స్మరించుకుంటూ, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన మార్గం ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. ప్రజలు ఆయన ఆలోచనలను అనుసరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.



# ఎల్కతుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పులి రమేష్ సేవలు ప్రశంసనీయం

**ఎల్కతుర్తి ఏప్రిల్ 14 ప్రజా మంటలు :** హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న సీఐ పులి రమేష్ పోలీస్ శాఖలో తన సేవలతో మంచి పేరు సంపాదించుకున్నారు. ఎల్కతుర్తి సర్కిల్ పరిధిలోని ఎల్కతుర్తి, వంగర బీమదేవరపల్లి, పోలీస్ స్టేషన్లలో ఆయన సమర్థవంతంగా విధులు నిర్వర్తిస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందుతున్నారు.పులి రమేష్ గతంలో వరంగల్ జిల్లాలో కూడా దీర్ఘకాలం పనిచేసి మంచి అనుభవాన్ని సంపాదించారు. అలాగే జనగాం. నర్సంపేట. యనమాముల. ప్రాంతంలో పనిచేసిన అనుభవంతో పోలీస్ శాఖలో టాస్కోర్స్ లో ఉన్నతాధికారుల ప్రశంసలు పొందారు. ఎక్కడైనా సంఘటన జరిగిన వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించడంలో ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది.ఎల్కతుర్తి సర్కిల్ పరిధిలోని హుస్నాబాద్ నియోజకవర్గంలో భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయ జాతర సందర్భంగా 2025 .2026 సంవత్సరంలొ పోలీస్ బందోబస్తును కట్టుదిట్టంగా ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా నిర్వహించడంలో సీఐ పులి రమేష్ కీలక పాత్ర పోషించారు.



అలాగే గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలు ఎలాంటి సంఘటనలు జరగకుండా పగట్బందిగ నిర్వహించారు ముల్కనూర్ సమ్మక్క జాతర సమయంలో కూడా డిసీపీ థార కవిత సీపీ, సన్ప్రీత్ సింగ్ ఏసీపీ పింగళి ప్రశాంత్ రెడ్డి అధికారులతో కలిసి సమర్థవంతంగా పని చేసి మంచి పేరు తెచ్చుకున్నారు ఎల్కతుర్తి కార్మెల్ కాన్వెంట్ స్కూళ్లో పాఠశాల విద్యార్థులకు మాదక ద్రవ్యాల గురించి అవగాహన కార్యక్రమంలో సెబాష్ అనిపించుకున్నా సీఐ పులి రమేష్ 13-4-26-న చింతలపల్లి గ్రామములో అరవై అలైవ్ కార్యక్రమంలో సెబాష్ అనిపించుకున్నా సీఐ పులి రమేష్ ఎలిమెట్స్ కార్యక్రమంలో ఎల్కతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి రమేశ్ ఓపికతొ చింతపల్లి గ్రామంలో ఎవరిని బైటి పనులకు వెళ్లకుండా సీపీ సన్ప్రీత్ సింగ్ వచ్చేంత వరకు గ్రామములోనే గ్రామస్తులకు కొంతవరకు ఉపశమనం తెలిపారు సర్కిల్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటూ ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ శాంతి భద్రతలను కాపాడుతున్నారు. అన్ని రాజకీయ పార్టీలతో సమన్వయం కలిగి ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించడంలో ఆయన ముందుంటున్నారు.పోలీస్ డిపార్ట్మెంట్‌లో యువ అధికారిగా సీఐ పులి రమేష్ తన కర్తవ్యనిష్ఠ, క్రమశిక్షణతో పై అధికారులు మరియు ప్రజల ప్రశంసలు పొందుతూ ఎల్కతుర్తి ప్రాంతంలో మంచి గుర్తింపు పొందుతున్నారు.

# రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది

## రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్

## బన్సీలాల్ పేట లో ఘనంగా అంబేద్కర్ జయంతి..



**సికింద్రాబాద్, ఏప్రిల్ 14 ( ప్రజా మంటలు) :** రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని, కాని మోదీ నేతృత్వంలోని బీజేపీ కేంద్ర సర్కార్ మాత్రం మనువాదం,ఆరెస్సెస్ ఎజెండాను దేశంపై రుద్దుతోందని,ప్రపంచంలోనే గొప్ప పేరు గాంచిన మన రాజ్యాంగాన్ని ఓటు చోర్ చేస్తూ అవమానపరుస్తుందని సికింద్రాబాద్ డీసీసీ ప్రెసిడెంట్, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ అన్నారు. మంగళవారం సికింద్రాబాద్ బన్సీలాల్ పేట లో రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పీసీసీ వైస్ ప్రెసిడెంట్ డా.కోట నీలిమా తో కలసి పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉందని, ఇదే విషయాన్ని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ప్రతి సారి చెబుతున్నారని అన్నారు. దేశంలో నేడు దళితులు, మైనార్టీలపై జరుగుతున్న దాడులను కాంగ్రెస్ ఎట్టి పరిస్థితిల్లోనూ సహించబోదన్నారు.రాజ్యాంగ పరిరక్షణ కోసం అందరూ కలిసికట్టుగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. బడుగు బలహీనవర్గాల ఆశాకిరణంగా ఉదయించిన అంబేద్కర్ రాసిన రాజ్యాంగం నేడు దేశానికి దిక్సూచిగా అని పేర్కొన్నారు. బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, భారీ కేకు కట్ చేశారు. వందలాది మందికి అన్నదానం నిర్వహించారు. సికింద్రాబాద్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆదం సంతోష్ కుమార్, పాండుగౌడ్, ఐత చిరంజీవి,నస్రీన్ బేగం,డా.శివలాల్,సాయి సందీప్,నారాయణ,శ్రీనివాస్, ఖలీమ్,లక్ష్మన్ లతో పాటు కొత్తగా ఎన్నికైన డీసీసీ సభ్యులు,సికింద్రాబాద్ పార్లమెంటరీ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని అంతా కలసి ప్రతిజ్ఞ చేశారు. జై భీమ్, జై అంబేద్కర్ అంటూ నినాదాలు చేశారు.

# పీపుల్స్ యువసేన ఆధ్వర్యం లో అంబేద్కర్ జయంతి వేడుకలు

**గొల్లపల్లి ఏప్రిల్ 14ప్రజా మంటలు :** సర్వ్ టు సొసైటీ సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యం లో ధర్మారం మండలం నందిమేడారం గ్రామం లో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలలో ఘనంగా డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ గారి 135వ జయంతి కార్యక్రమాలు నిర్వహించన పీపుల్స్ యువసేన వ్యవస్థాపకులు అధ్యక్షుడు సంజీవ్ తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఒక సామాన్య కుటుంబంలో జన్మించి, చదువు అనే ఆయుధం తో ప్రపంచ కీర్తిని పొందరు.చదువు సంస్కారాన్ని ఇస్తుంది, చదువు ద్వారా ్ఞనం విలువలు పెరుగుతాయని,సమాజం లో అన్యాయాన్ని ఎదిరించే శక్తిని ఇస్తుంది అని నమ్మిన వ్యక్తి అంబేద్కర్ అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన నాయకుడు కాదు, యావత్ భారతదేశా ప్రజలందరికీ నాయకుడు మార్గదర్శి.దళితులు, వెనుకబడిన తరగతుల హక్కుల కోసం,స్త్రీలకు సమాన హక్కులు కోసం,దేశ ప్రజల భద్రతా , ప్రజలందరి హక్కులు,విధులు బాధ్యతలు అందరికీ సమానంగా ఉండాలని సామాజిక న్యాయం కోసం అహర్నిశలు



పాటుపడిన మహానుభావులు మన అంబేద్కర్ అని వారీ ఆలోచనలను సిద్ధాంతాలను నేటి సమాజం లో కొనసాగించాల్సిన అవసరం ఉంది అని పీపుల్స్ యువసేన వ్యవస్థాపకులు అధ్యక్షుడు సంజీవ్ తెలిపారు. ఈ సందర్భంగా సాంఘీక సంక్షేమ పాఠశాల విద్యార్థులకు అంబేద్కర్ గురించి విద్యా యొక్క ప్రాముఖ్యత గురించి వ్యాసరచన మరియు ఉపన్యాస పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు ధర్మారం ఎస్ఐ,ప్రవీణ్ కుమార్ పాఠశాల ప్రిన్సిపాల్



విజయ బహుమతులు ప్రదానోత్సవం అందజేశారుఈ కార్యక్రమం లో ప్రత్యేక అతిథి ఎస్.ఐ ప్రవీణ్ కుమార్ పాఠశాల ప్రిన్సిపాల్ విజయ పీపుల్స్ యువసేన వ్యవస్థాపకులు అధ్యక్షుడు మేకల సంజీవ రావు , ఉప అధ్యక్షులు గాజుల తిరుపతి నడిమెట్ల రమేష్ పీపుల్స్ యువసేన సభ్యులు వెంకటేష్ , ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# అజ్మీర్ దర్గాకు కవిత చాదర్ పంపిన కవిత

## కొత్త రాజకీయ సంకేతాలా

**హైదరాబాద్, ఏప్రిల్ 14 (ప్రజా మంటలు):** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రాజస్థాన్‌లోని అజ్మీర్ షరీఫ్ దర్గాకు చాదర్ పంపించారు. రాజకీయంగా కొత్త పార్టీ ఆవిర్భావం దిశగా అడుగులు వేస్తున్న నేపథ్యంలో ఈ చర్యకు ప్రాధాన్యం ఏర్పడింది.మంగళవారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో ప్రత్యేక



ప్రార్థనలు నిర్వహించిన కవిత, ఆ చాదర్‌ను మైనార్టీ నాయకులకు అందజేశారు. వారు అజ్మీర్‌కు వెళ్లి దానిని సమర్పించనున్నారు.ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే అజ్మీర్ షరీఫ్‌లోని ఖ్వాజా గరీబ్ నవాజ్ దర్గాను దర్శించుకుని మొక్కు తీర్చుకుంటానని గతంలో సంకల్పం చేసినట్లు తెలిపారు. ఆ తర్వాత రాష్ట్ర ఆవిర్భావం అనంతరం అక్కడికి వెళ్లి మొక్కు చెల్లించుకున్నానని చెప్పారు.తెలంగాణ ప్రజల పోరాట పటిమతో పాటు ఖ్వాజా గరీబ్ నవాజ్ ఆశీస్సుల వల్లే రాష్ట్రం ఏర్పడిందని ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం తెలంగాణలో కొత్త రాజకీయ శక్తిగా జాగృతి అవతరించబోతున్న నేపథ్యంలో మరోసారి ఆయన ఆశీస్సులు తీసుకోవడానికి ఈ చాదర్ పంపుతున్నామని తెలిపారు.రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలకు సుఖసంతోషాలు కలగాలని ప్రార్థిస్తున్నామని కవిత వెల్లడించారు.

# ఎల్కతుర్తిలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి

**ఎల్కతుర్తి ఏప్రిల్ 14 ప్రజా మంటలు :** ముఖ్య అతిధులు. సీఐ పులి రమేష్ ఎస్ హెచ్ ఓ అక్కినేపల్లి ప్రవీణ్ కుమార్ సర్పంచ్ మునిగడ లావణ్య వివేక సమయం ప్రతినిధి ఎల్కతుర్తి హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన ముఖ్య అతిథిగా సీఐ పులి రమేష్ ఎస్ హెచ్ ఓ అక్కినేని పెల్లి ప్రవీణ్ కుమార్ సర్పంచ్ మునిగడ లావణ్య అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా సత్కరించిన రూ. ఈ సందర్భంగా సిఐ పులి రమేష్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనలు ఆశయాలను కొనసాగించాలని అన్నారు. ముందుగా మన కుటుంబాన్ని చూసుకోవాలి మన పిల్లలు ఏం చదువుతున్నారు ఏం చేస్తున్నారు అని ప్రతి తల్లిదండ్రి గమనించాలి. యువత డ్రగ్స్ గంజాయి లాంటి చెడు అలవాట్లకు బానిసలు కాకుండా పిల్లల భవిష్యత్తు గురించి శ్రద్ధ తీసుకోవాలని సూచించినారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రోడ్డు భద్రత గురించి ప్రజల్లో అవగాహన చేయాలి. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనం నడపాలన్నారు. మద్యం సేవించడం ప్రమాదకరమని అన్నారు. ప్రతి గ్రామంలో వార్డ్ మెంబర్స్ సర్పంచ్ హెల్మెంట్ లేకుండా వాహనం నడపరాదని గ్రామపంచాయతీలో తీర్మానం చేయాలన్నారు. నో హెల్మెట్. నో



ఎంట్రీ. బోర్డు పెట్టాలన్నారు. అలాగే ఎస్ హెచ్ ఓ. ఆకినె పెల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి ఎంత చెప్పినా తక్కువేనని అన్నారు. ఆయన చిన్నతనం నుండే ఎన్నో అవమానాలు చీదరింపులు భరించాడు. ఆయన గురువు గారైన అంబేద్కర్ పేరును తన పేరుగా మార్చుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గా పేరు పొందిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. అలాగే తన సిబ్బందితో అంబేద్కర్ జయంతి కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపినారు. రోడ్డు భద్రతను అందరూ పాటించాలని ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనం నడపాలన్నారు. ఈ సమావేశం దాట్ల నరేష్ అధ్యక్షతన జరిగినది. మహనీయుల జయంతి మరియు



వర్ధంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ అంబాల సుమన్. ప్రధాన కార్యదర్శి బొంకురి కార్తీక్. కార్యదర్శి జూపాక శ్రీనివాస్. సహాయ కార్యదర్శి చదిరాం రాకేష్. కోశాధికారి మేకల కిషన్. ముఖ్య సలహాదారు ఆరెపల్లి చంద్రమౌళి. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు. అలాగే మార్కెట్ కమిటీ చైర్మన్ సంతాజి ఎల్కతుర్తి సర్పంచ్ . మునిగడ లావణ్య. వివిధ గ్రామాల సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు వివిధ పార్టీల నాయకులు బహుజనవాదులు అంబేద్కర్ వాదులు. యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్యంగా జిలుగుల మరియు జగన్నాథ్ పూర్ గ్రామాల నుండి యువత డిజే సౌండ్స్. మరియు భారీ నీలిరంగు జెండాలతో రావడం కోసం మెరుపు. వందన సమర్పణ బొంకురి కార్తీక్ చెప్పినారు.

# సీనియర్ సిటీన్స్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**జగిత్యాల ఎప్రిల్ 14 (ప్రజా మంటలు):** తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజెన్స్, పెన్షనర్స్, టీ భీసీ జేఏ సి సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి వేడుకల జిల్లా సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ సమావేశ మందిరంలో ఆ సంఘాల అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మంగళవారం తహసీల్ చౌరాస్తా లోని అంబేద్కర్ విగ్రహం కు, కార్యాలయం లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసిన అనంతరం 12మంది నిరుపేద లకు గొడుగులు, పా ద రక్షలు హరి అశోక్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమం లో హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల హక్కులకు భంగం కలుగకుండా అంబేద్కర్ రచించిన రాజ్యాంగం రక్షణ కవచంలా ఉన్నదన్నారు.అంబేద్కర్ ఫోటో భారత కరెన్సీ నోట్లపై ముద్రించాలని అన్ని పార్టీల రాజకీయాలకతీతంగా కేంద్రం పై ఒత్తిడి తేవాలని, తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ లో తీర్మానం చేయించి కేంద్రప్రభుత్వం కు పంపాలని కోరారు.ఈ కార్యక్రమం లో సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్స్, టీ భీసీ జేఏ సీ అధ్యక్షులు హరి అశోక్ కుమార్, జిల్లా కార్యదర్శి గౌరి శెట్టి విశ్వ నాతం,ఉపాధ్యక్షులు బొల్లం విజయ్ పెన్షనర్ల జిల్లా కార్యదర్శి పి.హన్మంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్,మైనారిటీ నేత ఎం. డి. యాకూబ్, టీ భీసీ జేఏ సీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం భాస్కర్,జిల్లా అధ్యక్షులు కొండా లక్ష్మన్ జిల్లా రైతు జేఏ సీ అధ్యక్షులు పుప్పాల కిషోర్ కుమార్,, డివిజన్ అధ్యక్షులు పుప్పాల నర్సింగారావు, యువజన అధ్యక్షులు కూసరి అనిల్ కుమార్, నియోజకవర్గం అధ్యక్షులు పంబాల రాం కుమార్, మహిళా జిల్లా నేతలు కస్తూరి శ్రీమంజరి, గంగము జలజ, సింగం పద్మ,కరుణ,తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి యాంటీ అంబేద్కర్

## కవిత సంచలన వ్యాఖ్యలు

## తెలంగాణ అంబేద్కర్ భిక్షే

**హైదరాబాద్, ఏప్రిల్ 14 (ప్రజా మంటలు):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంబేద్కర్ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర విమర్శలు గుప్పించారు. అంబేద్కర్‌కు వ్యతిరేకిగా ఈ దేశంలో ఎవరైనా ఉంటే అది రేవంత్ రెడ్డే అని ఆమె ఆరోపించారు. యునైటెడ్ ఫోరం ఫర్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో ట్యాంక్ బండ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కవిత అర్ధరాత్రి నివాళులు అర్పించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "అంబేద్కర్ అంటే కేవలం వ్యక్తి కాదు, ఒక ఐడియాలజీ, ఒక ఆలోచన" అని పేర్కొన్నారు. మహిళల అభివృద్ధి ద్వారా సమాజం ముందుకు సాగుతుందని భావించిన అంబేద్కర్ మహిళల కోసం ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. తెలంగాణ అంబేద్కర్ భిక్షే తెలంగాణ రాష్ట్రం ఏర్పడటానికి అంబేద్కర్ ప్రధాన కారణమని కవిత తెలిపారు. రాజ్యాంగంలోని లేకపోయి ఉంటే తెలంగాణ సాధ్యం కాదని చెప్పారు.రాష్ట్రం ఏర్పడి 12 ఏళ్లు గడిచినా దళితులు, మహిళల పరిస్థితిలో పెద్దగా మార్పు లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాజెక్టుల పేరుతో దళితుల అసైన్డ్ భూములను ప్రభుత్వాలు స్వాధీనం చేసుకుంటున్నాయని విమర్శించారు. వెలుగుమట్ల, పరిగి ప్రాంతాల్లో పెద్దఎత్తున అసైన్డ్ భూములు తీసుకుంటున్నారని ఆరోపించారు.9 చెంచుల తరలింపుపై ఆగ్రహంనల్లమల అడవుల్లో చెంచు గిరిజనులను బలవంతంగా తరలించే కుట్ర జరుగుతోందని కవిత మండిపడ్డారు. నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలంలోని చెంచు గ్రామాల్లో 200కు పైగా కుటుంబాలను పునరావాసం పేరుతో తరలించేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు.అడవిలోనే జీవించే హక్కు చెంచులకు ఉందని, వారిని బలవంతంగా పంపించడం అన్యాయమని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఈ చర్యలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే చెంచుల తరఫున తెలంగాణ జాగృతి ఉద్యమం చేస్తుందని హెచ్చరించారు.



# జీలుగులలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా

## 2027 లో విగ్రహావిష్కరణకు కంకణం

## సమానాత్వమే లక్ష్యం జయంతి వేదికగా నేతల సందేశం

## అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలి నాయకులు





**ఎల్కతుర్తి ఏప్రిల్ 14 ప్రజా మంటలు :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం జీలుగుల గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆవరణంలో మరియు చౌరస్తా వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ ఘనబోయిన సృజన రాజు యాదవ్, ఉప సర్పంచ్ పెద్ది శ్రీపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించబడింది. గ్రామంలో అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లో విస్తరింప చేయాలని ఆయన చూపిన సమానత్వ మార్గాన్ని అనుసరించాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అంబేద్కర్ నాయకులు మాట్లాడుతూ, వచ్చే 2027 అంబేద్కర్ జయంతి నాటికి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని సంకల్పం వ్యక్తం చేశారు. ఇందుకోసం గ్రామస్తులందరూ కలిసికట్టుగా కృషి చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పలు నాయకులు, యువకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

